వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989292492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 16 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## భారత్ పై అమెరికా టారిఫ్ మోత

❑ భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

వాషింగ్టన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టు నెగ్గించుకున్నాడు. భారత్‌పై సుంకాల చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు– ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు– చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా

-మిగతా 3 లో



## పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు సింధు జలా అమలు చేస్తాం

❑ నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదు
❑ నీరు, రక్తం కలిసి ప్రవహించవు
❑ రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,

పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు,

-మిగతా 3 లో

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలి


❑ కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు
❑ రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలి
❑ రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలి
❑ అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,

రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు– చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల

-మిగతా 3 లో





## నిసార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

○ భూ ఉపరితలం పరిశీలనలో ఇక విప్లవాత్మక మార్పులు..!

న్యూఢిల్లీ,

నిసార్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ , అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్తంగా అభివృద్ధి చేసిన భూపరిశీలనా ఉపగ్రహం 'నిసార్ ' సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. మొత్తం 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని భారత్‌కు చెందిన GSLV-F 16 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి మోసుకెళ్లింది. జీఎస్ఎల్‌వీ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని 740 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య అనువర్తిత కక్ష్యలోకి చేర్చింది.బుధవారం సాయంత్రం సరిగ్గా 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ ప్రయోగం కోసం ఇస్రో, నాసా కలిసి మొత్తం 1.5 బిలియన్ డాలర్లను

-మిగతా 3 లో



## స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

○ బీసీ రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం
○ పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటినుంచి మీనాక్షి పాదయాత్ర

రంగారెడ్డి

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్దం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది.

-మిగతా 3 లో

## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

❑ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

ఖమ్మం,

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18

-మిగతా 3 లో





మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను

## నేనే సర్కస్ ఆట ఆడిస్తా

○ ఎంత ఎగిరినా మూడేళ్లే కదా.. ఆ తర్వాత మీకు మేము చూపిస్తాం బిడ్డా సర్కస్ ఆట
○ వీళ్లందరినీ సర్కస్ ఆడించే బాధ్యత తీసుకుంటా
○ కాంగ్రెస్ నాయకుల ఉడతా ఊపులకు మేము భయపడం
○ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఘాటుగా విమర్శ

హైదరాబాద్

మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఎంత ఎగిరినా మూడేళ్లే కదా.. ఆ తర్వాత మీకు మేము చూపిస్తాం బిడ్డా సర్కస్ ఆట అని ఘాటుగా వ్యాఖ్యానించారు జగదీశ్ రెడ్డి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై తుంగతుర్తి నియోజకవర్గంలోని పాటిమట్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మోత్కూరు

-మిగతా 3 లో



## ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

○ గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు
○ అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,

పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం

-మిగతా 3 లో

## రష్యా సముద్రంలో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు

○ రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
○ అత్యవసర హెచ్చరికలు జారీ
○ సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

సునామీ హెచ్చరికల జారీ

మాస్కో ,

రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు– జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా

-మిగతా 3 లో



-మిగతా

# ఆపరేషన్ శివశక్తి... ఇద్దరు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్-ప్రజా స్వేచ్ఛ**

మన దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను ఆపరేషన్ శివశక్తి చేపట్టి మట్టుబెట్టినట్టు సైన్యాధికారులు బుధవారం తెలిపారు. జమ్ము కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మంగళవారం రాత్రి ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు కల్సియాన్-గుల్పూర్ ప్రాంతంలో సరిహద్దు దాటి రావడానికి ప్రయత్నించినప్పుడు ఈ ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది.నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ఆపరేషన్ చేపట్టామని అధికారులు తెలిపారు. 'తక్షణ చర్య, కచ్చితమైన తుపాకుల ప్రయోగం దుర్మార్గపు ప్రణాళికలను తిప్పి కొట్టాయి' అని సైన్యం 16వ పటాలం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.


# బెంగళూరులో అల్‌ఖైదా టెర్రర్ మాడ్యూల్.. మాస్టర్‌మైండ్ పర్వీన్ అరెస్ట్



**బెంగళూరు-ప్రజా స్వేచ్ఛ**

భారతదేశంలో అల్‌ఖైదా టెర్రర్ మాడ్యూల్‌ను నడుపుతున్న ప్రధాన సూత్రధారిని భద్రతా బలగాలు చాకచక్యంగా పట్టుకున్నాయి. అల్‌ఖైదా కార్యకలాపాలకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న 30 ఏండ్ల షామా పర్వీన్‌ను గుజరాత్ ఏటీఎస్ బృందం బెంగళూరులో అరెస్టు చేసింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలకు పాల్పడ్డ సంగతిని ఆమె పోలీసుల విచారణలో అంగీకరించినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో జిహాద్ కంటెంట్‌ను వ్యాప్తి చేస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించినట్టు నేరాన్ని ఆమె అంగీకరించారు. ఆమెకు వ్యతిరేకంగా డిజిటల్ సాక్ష్యాలు లభించాయని.. గతవారం భద్రతా బలగాలకు చిక్కిన నలుగురు అల్‌ఖైదా సభ్యులు ఆమె గురించి చెప్పారని ఏటీఎస్ డీఐజీ సునీల్ చెప్పారు

# ఆ గ్రహశకలం చంద్రుడిని ఢీకొడితే భూమిపైనా తీవ్ర ప్రభావం..!




**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**

ఓ గ్రహశకలం అంతరిక్షంలో చంద్రుడివైపు దూసుకెళుతోందని, అది 2032లో చంద్రుడిని ఢీకొట్టే ప్రమాదం ఉందని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. దాదాపు 15 అంతస్తుల భవనం పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం ఢీకొడితే చంద్రుడి ఉపరితలంపై ఏకంగా 800 అడుగులమేర భారీ గుంత ఏర్పడుతుందని వారు వెల్లడించారు. దాని ప్రభావం భూమిపైనా పడుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.నాసా జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ గుర్తించిన ఆ గ్రహశకలాన్ని '2024yr4' గా వ్యవహరిస్తున్నారు. అయితే ఆ గ్రహశకలం చంద్రుడిని ఢీకొట్టే అవకాశం స్వల్పంగా మాత్రమే ఉందని సైంటిస్టులు చెబుతున్నారు. '2024yr4' గ్రహశకలం చంద్రుడిని ఢీకొడితే భారీ విస్ఫోటనం ఏర్పడుతుందని, గ్రహశకలం ముక్కలైపోతుందని నాసా శాస్త్రవేత్తలు చెప్పారు. ఆ గ్రహశకలం ముక్కలు భూమివైపు వస్తాయని, వాటివల్ల భూకక్ష్యలో తిరగుతున్న ఉపగ్రహాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.చంద్రుడిని ఢీకొట్టి ముక్కలైన గ్రహశకలంలో ఒక్కొక్క ముక్క ఒక్కో మీటర్ పరిమాణంలో ఉండే అవకాశం ఉందని, ఆ భారీ గ్రహశకలం ముక్కలు ఢీకొడితే భూకక్ష్యలోని ఉపగ్రహాలు దెబ్బతింటాయని సైంటిస్టులు చెబుతున్నారు. ప్రస్తుతం భూమి చుట్టూ సుమారు 10 వేలకు పైగా యాక్టివ్ ఉపగ్రహాలు తిరుగుతున్నాయని, మరో 25 వేల వరకు అంతరిక్ష వ్యర్థాలు ఉన్నాయని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

# బాలిక కడుపులో అర కేజీ జుట్టు

**ముంబై -ప్రజా స్వేచ్ఛ**



మహారాష్ట్రలోని అమరావతికి చెందిన పదేళ్ల బాలికకు శస్త్ర చికిత్స చేసి అర కేజీ జుట్టును తొలగించారు. ఈ బాలిక 5-6 నెలల నుంచి వాంతులు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్నది. ఆమెను 20 రోజుల క్రితం ఈ ప్రైవేట్ దవాఖానకు తీసుకొచ్చారు. ఆమెకు డాక్టర్ ఉష గబ్బియే వైద్య పరీక్షలు చేసి, కౌన్సెలింగ్ చేశారు.అప్పుడు ఆ బాలిక తనకు జుట్టును తినే అలవాటు ఉందని తెలిపింది. ఆ జుట్టు కడుపులో ఓ బంతి మాదిరిగా చుట్టుకుని ఉందని పరీక్షల్లో తేలింది. సర్జరీతో దానిని తొలగించాక బాధితురాలు ఇప్పుడు ఆహారం సక్రమంగా తింటున్నది.

# రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

**జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం**
**ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు**
**సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు**
**చైనాలోనూ వాతావరణ బీభత్సం..భారీగా వర్షాలు**

**మాస్కో-ప్రజా స్వేచ్ఛ**

రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు-ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.



ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

**తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న**

**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**

నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని..



రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

# ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే


## ఐక్యరాజ్యసమితి నివేదిక

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**



ఏమిటీ.. ఏ దేశంలో చూసినా భారతీయులే కనబడుతున్నారు.. విదేశాల్లో మనవారు అంతమంది ఉన్నారా? అన్న అనుమానం మీకు ఎప్పుడైనా కలిగిందా? మీ అనుమానం నిజమే.. ఐక్యరాజ్యసమితి వెల్లడించిన గణాంకాలు కూడా ఆ విషయాన్నే నిర్ధారిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో అత్యధికం భారతీయులే అని ఐరాస వెల్లడించింది. 2024 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నట్టు, ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అని తెలిపింది.ఒకప్పుడు సౌదీ అరేబియా, పాకిస్థాన్ దేశాలకే పరిమితమైన భారతీయ వలస సముదాయం ఇప్పుడు పశ్చిమ దేశాలకు బదిలీ అయ్యింది. పశ్చిమాసియాలోని ఇండియన్ డయాస్పొరాను తీసుకుంటే యూఏఈలోని మొత్తం జనాభాలో 40 శాతం (ఇంచుమించు మూడో వంతు) భారతీయ వలసదారులే ఉన్నారు. ఇక అమెరికాలో ఇండో అమెరికన్లు రెండో అతిపెద్ద ఆసియన్ గ్రూప్‌గా ఉన్నారు. మొదటి స్థానంలో చైనీస్ అమెరికన్లు ఉన్నారు.

# పిల్లలు యూట్యూబ్ వాడకంపై ఆస్ట్రేలియా నిషేధం




**ఆస్ట్రేలియా -ప్రజా స్వేచ్ఛ**


పదహారేండ్లలోపు పిల్లలు యూట్యూబ్ వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలను పిల్లలు వినియోగించడంపై ఇప్పటికే నిషేధం విధించగా, తాజాగా ఈ జాబితాలో యూట్యూబ్‌ను కూడా చేర్చింది. ఈ ఏడాది డిసెంబర్ నుంచి ఈ నిషేధం అమల్లోకి వస్తుంది.ఈ సామాజిక మాధ్యమాల్లో కంటెంట్ పిల్లలకు హానికరంగా మారిందని ఆస్ట్రేలియా ప్రభుత్వం తెలిపింది. సోషల్ మీడియాలో నిర్ణీత వయసు కంటే తక్కువ ఉన్న వారికి ఖాతాలు ఓపెన్ చేసేందుకు అనుమతి ఇచ్చే సంస్థకు 4.95 కోట్ల డాలర్ల జరిమానా విధించనున్నట్టు హెచ్చరించింది.

# భారత్‌కు సునామీ ముప్పులేదు..

**స్పష్టం చేసిన ఇన్‌కాయిస్**

**న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ**

రష్యా తీరం కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్‌స్క్ తూర్పుదిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతవల్ల రష్యాతోపాటు జపాన్ అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది. దాంతో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానాలపై 'ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ' స్పందించింది. భారత్‌కు



ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. కాగా కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ ఉద్భవించింది.అయితే ఈ భూకంపంవల్ల భారత్‌కు సునామీ ముప్పు లేదని, హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని ఇన్‌కాయిస్ తన పోస్టులో వెల్లడించింది. ఇదిలావుంటే భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తోపాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ సునామీ హెచ్చరికలు జారీచేశారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

(మొదటి తరువాయి)



నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

(మొదటి తరువాయి)

కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# భారత్ పై అమెరికా టారిఫ్ మోత

(మొదటి తరువాయి)

ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు-న్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీ-వల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

# పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు సింధు జలా అమలు చేస్తాం

(మొదటి తరువాయి)

రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

(మొదటి తరువాయి)

మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మినాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్దం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి



నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మినాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మినాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మినాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మినాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు


(మొదటి తరువాయి)

ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# రష్యా సముద్రంలో భారీ భూకంపం

(మొదటి తరువాయి)


ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ



తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# నిసార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

(మొదటి తరువాయి)



ఖర్చు చేశాయి. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్ ద్వారా భూమి ఉపరితలాన్ని పరిశీలించే విధానంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. అదేవిధంగా సహజ విపత్తులను, పర్యావరణ మార్పులను ట్రాక్ చేయడంలో నిసార్ ఉపగ్రహం కీలకపాత్ర పోషించనుంది. నిసార్ (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) అనేది ఒక చారిత్రాత్మక ప్రాజెక్టు అని ఇస్రో, నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ఇది డ్యూయల్-ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్ (నాసా ఎల్-బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్) ను ఉపయోగించి భూమిని మొదటిసారిగా పరిశీలించనుందని తెలిపారు. ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలోకి చేరిన తర్వాత అది ప్రతి 12 రోజులకు భూమిని, మంచుతో కప్పబడిన ఉపరితలాలను 242 కిలోమీటర్ల వెడల్పుతో అధిక-రిజల్యూషన్ చిత్రాలతో స్కాన్ చేస్తుందని వెల్లడించారు. అందుకోసం మొదటిసారిగా స్వీప్‌సార్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

# మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తా

(మొదటి తరువాయి)

పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అమీర్, మహేశ్వరం హనుమంతు, వెంకట్‌తో పాటు పలువురు నాయకులకు జగదీశ్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి ప్రసంగించారు. 2018లో నల్గొండ నాయకులను ఓడగొట్టే బాధ్యత తీసుకున్నా, అందరిని ఓడించిన.. ఇప్పుడు వీళ్లందరినీ సర్కస్ ఆడించే బాధ్యత తీసుకుంటా, వీళ్ళతో ఆడిస్తా. కాంగ్రెస్ నాయకుల ఉడతా ఊపులకు మేము భయపడం. కేటీఆర్ రేవంత్ రెడ్డిని హౌలే అంటే బండి సంజయ్ ఒకటే ఏడుస్తున్నాడు. బండి సంజయ్‌కి ఏం సంబంధం అసలు? కాంగ్రెస్ మంత్రులు ఏమో మేము అనలేకపోయినా కేటీఆర్ అన్నాడు అని సంతోష పడుతుంటే.. బీజేపీ మంత్రులు ఏమో ఏడుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హౌలే అంటేనే మీకు అంత కోపం వస్తుంది కదా.. అలాంటిది తెలంగాణ కోసం చావు అంచులదాకా వెళ్లిన కేసీఆర్‌ని లాగులో తొండలు వేస్తా, గుడ్లు పీకి గోలీలు ఆడుతా, పేగులు తీసి మెడలో వేసుకుంటా, ఉరి తీస్తా, పెట్రోల్ పోసి సంపుతా అన్నప్పుడు కేటీఆర్ హౌలే అని అంటే తప్పేముంది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. మోదీ తెలంగాణలో ఈడీ రైడ్స్ కేసీఆర్ మీద బీఆర్ఎస్ పార్టీ మీద చేయిస్తున్నాడు. తమిళనాడులో అక్కడి స్టాలిన్ ప్రభుత్వం మీద ఈడీ రైడ్స్ అవుతున్నాయి.. కానీ ఇక్కడ తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని మోదీ కాపాడుతున్నాడు. మోదీ శత్రుత్వం చూపించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద, రేవంత్ రెడ్డి మీద చూపించాలి కానీ ఇక్కడ వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ మీద చూపిస్తున్నాడు అని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

## సంపాదకీయం

# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !



ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ - వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# కొత్త బ్లడ్ గ్రూప్ సీఆర్ఐబీ.. బెంగళూరు మహిళలో గుర్తింపు

**బెంగళూరు -ప్రజా స్వేచ్ఛ**

గుండె శస్త్ర చికిత్స కోసం దవాఖానలో చేరిన మహిళ (38)కి తగిన రక్తం దొరకకపోవడంతో వైద్యులు అవాక్కయ్యారు. ఆమెకు ప్రస్తుతం తెలిసిన బ్లడ్ గ్రూప్‌లలో ఏదీ సరిపోలేదు. ఇది అత్యంత అరుదైన రకం రక్తమని 10 నెలల పరీక్షల అనంతరం నిర్ధారణ అయింది. దీంతో ఆమె పేరు వైద్య చరిత్రలో ప్రత్యేకంగా నిలిచింది. ఈ మహిళను నిరుడు కర్ణాటకలోని కోలార్ జిల్లాలో ఆర్ఎల్ జాలప్ప దవాఖానలో చేర్పించారు. ఆమెకు ఓ-పాజిటివ్ రక్తం ఉందని భావించారు.శస్త్ర చికిత్సలో ఉపయోగించడం కోసం అన్ని రకాల బ్లడ్ గ్రూపుల రక్తంతో పరిశీలించారు. కానీ ఏదీ మ్యాచ్ కాలేదు. ఆమె రక్త నమూనాను రోటరీ బెంగళూరు టీటీకే బ్లడ్



సెంటర్‌కు పంపించారు. అన్ని ప్రామాణిక రకాల రక్తం ఆమె రక్తానికి సరిపోవడం లేదని వారు కూడా గుర్తించారు. నిర్ధారణ కానటువంటి రకానికి చెందిన రక్తం ఆమెకు ఉన్నట్లు నిపుణులు గమనించారు. ఆమె కుటుంబ సభ్యుల్లో 20 మంది రక్తాన్ని కూడా పరిశీలించారు. అయినా సానుకూలత కనిపించలేదు. దీంతో వైద్యులు ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ఆమెకు గుండె శస్త్ర చికిత్స చేశారు.

**సీఆర్ఐబీగా నామకరణం**

ఆమె రక్త నమూనాలను బ్రిటన్‌లోని బ్రిస్టల్‌లో ఉన్న ఇంటర్నేషనల్ బ్లడ్ గ్రూప్ రిఫరెన్స్ ల్యాబొరేటరీకి పంపించారు. ఈ ల్యాబ్ 10 నెలలపాటు ఆమె రక్తంపై అధ్యయనం చేసింది. క్రోమర్ సిస్టమ్‌లో ఓ కొత్త యాంటీజెన్ (బాహ్య పదార్థం) ఉందని నిపుణులు గుర్తించారు. క్రోమర్, భారత దేశంలోని బెంగళూరులను కలుపుతూ సీఆర్ఐబీ అని ఈ కొత్త రకం రక్తానికి నామకరణం చేశారు. ఈ యాంటీజెన్ ప్రపంచంలో తొలిసారి కనిపించింది.

## చైనాలో యాపిల్ స్టోర్ మూసివేత..



**బీజింగ్ -ప్రజా స్వేచ్ఛ**

అమెరికా టెక్నాలజీ దిగ్గజ కంపెనీ యాపిల్ .. చైనాలో ఉన్న ఓ స్టోర్‌ను మూసివేయనున్నది. డ్రాగన్ దేశంలో యాపిల్ ఉత్పత్తుల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. దీంతో అక్కడ ఉన్న ఓ షాపును మూసివేయనున్నట్లు యాపిల్ సంస్థ ప్రకటించింది. 15 ఏళ్ల క్రితం చైనాలోకి ఎంట్రీ ఇచ్చింది యాపిల్ సంస్థ. స్థానిక ఉత్పత్తులకు గిరాకీ పెరగడంతో.. యాపిల్ సంస్థ ప్రొడక్ట్స్‌కు డిమాండ్ తగ్గింది. మరో వైపు చైనాతో వాణిజ్యం విషయంలో టారిఫ్ వార్ కొనసాగుతున్న దృష్ట్యా కూడా సేల్స్ పడిపోయాయి.జాంగ్‌షాన్ జిల్లాలో ఉన్న దాలియన్ సిటీలోని పార్క్‌ల్యాండ్ మాల్ స్టోర్‌ను మూసివేయనున్నట్లు సోమవారం యాపిల్ సంస్థ తెలిపింది. ఆగస్టు 9వ తేదీన ఆ షాపును మూసివేయనున్నట్లు చెప్పారు. తమ స్టేట్మెంట్‌ను చైనీస్ మీడియా సంస్థలు ప్రచురించాయి. చైనాలో యాపిల్ సంస్థకు 57 దుకాణాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రిటేల్ నెట్వర్క్‌లో అది పది శాతం మాత్రమే. కానీ వరుసగా ఆరవ త్రైమాసికంలోనూ యాపిల్ కంపెనీ ఉత్పత్తుల సేల్స్ పడిపోయాయి. వార్షిక ఆదాయం 66 బిలియన్ల డాలర్లకు తగ్గింది.చైనాకు చెందిన హువాయి, జియోమి, వీవో బ్రాండ్లు స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో పుంజుకున్నాయి. టెకీ పరిశోధన సంస్థ కెనాలిస్ ప్రకారం.. చైనాలోని అమ్మకాల్లో యాపిల్ సంస్థ అయిదో స్థానంలో ఉంది.

## అక్రమ వలసదారులకు మలేషియా గుడ్‌న్యూస్

**జరిమానా, శిక్ష లేకుండా స్వదేశానికి..**



**న్యూఢిల్లీ,--ప్రజా స్వేచ్ఛ**

అక్రమ వలసదారులకు మలేషియా ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉపాధి కోసం ఆ దేశానికి వెళ్లి వివిధ కారణాల వల్ల అక్కడ చిక్కుకుపోయి స్వదేశానికి రాలేకపోతున్న చట్టవిరుద్ధ కార్మికులు, ఉద్యోగులు ఎలాంటి జైలు శిక్ష, జరిమానా లేకుండా వారి దేశాలకు వెళ్లేందుకు అంగీకరించింది. ఈ కార్యక్రమం ఈ ఏడాది మే 19 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు అమలులో ఉంటుంది.చట్టవిరుద్ధంగా ఆ దేశంలో నివసిస్తున్న వారు కేవలం రూ.10 వేలు చెల్లించి తమ దేశాలకు వెళ్లిపోవచ్చు. ఏపీ, తెలంగాణ సహా భారత్ నుంచి వేలాది మంది కార్మికులు మలేషియాకు వెళ్లి వివిధ కారణాలతో చట్టవిరుద్ధ కార్మికులుగా ఉన్నారు. దీనిపై ఇరు రాష్ట్రాల కార్మికులకు తెలిసేలా ప్రభుత్వాలు ప్రకటనలు, ప్రచారం చేయాలని ఫెడరేషన్ ఆఫ్ ఎన్ఆర్ఐ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బూరెడ్డి మోహన్ రెడ్డి కోరారు.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆ యూఆర్ఎల్స్‌ను బ్లాక్ చేశాం

### కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్




**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ప్రభుత్వం 1,400కిపైగా డిజిటల్ మీడియా యూఆర్ఎల్ లను బ్లాక్ చేసిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లోక్‌సభకు తెలిపారు. పాకిస్తాన్‌తో సంబంధం ఉన్న సోషల్ మీడియా ఖాతాలు ఈ యూఆర్ఎల్స్‌తో తప్పుదారి పట్టించేలా, భారత్ వ్యతిరేక కంటెంట్ వ్యాప్తి చేస్తున్నాయని చెప్పారు. కొన్ని సోషల్ మీడియా ఖాతాలు భారత్ వెలుపలి నుంచి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తప్పుడు, హానికరమైన సమాచారాన్ని వ్యాప్తి చేసినట్లు పేర్కొన్నారు. అందుకే 1400కిపైగా యూఆర్ఎల్స్‌లను బ్లాక్ చేయాలని మంత్రిత్వశాఖ ఆదేశించిందని చెప్పారు. భారతదేశ సార్వభౌమాధికారం, సమగ్రత, రక్షణ, భద్రతను కాపాడుకునేందుకు సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ 69 A కింద ఈ చర్య తీసుకున్నట్లు వైష్ణవ్ చెప్పారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.జాతీయ భద్రత దృష్ట్యా రక్షణ కార్యకలాపాలు, భద్రతా దళాల కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయకుండా ఉండాలని ప్రభుత్వం మీడియాకు సూచించిందని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా వివిధ విభాగాలు, ఏజెన్సీల మధ్య సమన్వయంతో ఒక సెంట్రల్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఇది 24గంటలు పని చేస్తూ మీడియాకు తాజా సమాచారాన్ని ఇచ్చిందన్నారు. ఈ క్రంటోల్ రూమ్‌లో సైన్యం, నేవీ, వైమానిక దళం ప్రతినిధులు, ప్రభుత్వ మీడియా విభాగాల అధికారులు, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారులు ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే పోస్ట్‌లు, హ్యాల్స్‌ను గుర్తించినట్లు చెప్పారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కింద ఉన్న ఫ్యాక్ట్ చెక్ టీమ్ విభాగం సోషల్ మీడియా, ఆన్‌లైన్ వార్తల వనరులను పర్యవేక్షించిందని, ఫేక్ ఫొటోలు, ఎడిట్ వీడియోలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, ఆపరేషన్, ప్రభుత్వ సంస్థలు, భద్రతా దళాలకు వ్యతిరేకంగా కంటెంట్‌ను గుర్తించిందని వైష్ణవ్ చెప్పారు. ఈ యూనిట్ ఫేక్ న్యూస్‌ను ఎప్పటికప్పుడు తిప్పికొట్టిందని.. సరైన సమాచారాన్ని అందించిందని తెలిపారు.

## 127 ఏండ్ల తర్వాత భారత్‌కు బుద్ధుని అవశేషాలు

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

బుద్ధుని అవశేషాలు 127 ఏండ్ల తర్వాత తిరిగి భారత్‌కు చేరుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఎక్స్ పోస్ట్‌లో, దేశ సాంస్కృతిక వారసత్వానికి ఇది సంతోషకరమైన రోజు అని తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని పిపర్‌హవా ప్రాంతంలో 1898లో జరిగిన తవ్వకాల్లో ఈ అవశేషాలు బయటపడ్డాయని చెప్పారు.వలసపాలన కాలంలో వీటిని తరలించుకుపోయారన్నారు. కొన్ని నెలల క్రితమే ఇవి అంతర్జాతీయ వేలంలో కనిపించాయని, వాటిని స్వదేశానికి తిరిగి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. మన దేశానికి బుద్ధునితో, ఆయన



బోధనలతో ఎంతో అనుబంధం ఉందని ప్రధాని తెలిపారు.

# రాష్ట్రంలో మరో డిస్కం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**-సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయండి**
**-విద్యుత్తు వ్యవస్థ ప్రక్షాళనకు సంస్కరణల అమలు**
**-అధిక వడ్డీల రుణాలతో డిస్కమ్‌లు డీలా పడ్డాయ్**
**-6 శాతం వడ్డీ ఉండేలా వాటిని రీస్ట్రక్చర్ చేయండి**
**-ప్రభుత్వ విద్యాసంస్థల్లో, ఆఫీసుల్లో సౌర విద్యుత్తు**
**-సచివాలయంలోనూ సోలార్ రూఫ్‌టాప్, ఫెన్సింగ్**
**-ఇంధన శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కమ్) ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుకు గల ఆర్థిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. విద్యుత్తు వ్యవస్థ ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని చెప్పారు. విద్యుత్తు పంపిణీ సంస్థలన్నీ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే సంస్థ వల్ల డిస్కమ్‌లకు ఆర్థిక లబ్ధి చేకూరే అవకాశాలు ఉంటాయా? అనే అంశాలపై చర్చించాలని సూచించారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ)తో సంప్రదింపులు జరపాలన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇంధన శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో సీఎండీ ఎస్.హరీశ్, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ, ఉత్తర డిస్కమ్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్‌తో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇళ్లకు 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి, విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తును అందించే కనెక్షన్లన్నీ కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్ పరి?ధిలోకి తేవాలని సూచించారు. ఉత్తర, దక్షిణ డిస్కమ్‌లను వాణిజ్య కార్యకలాపాల కోసమే వినియోగించుకునే దిశగా ఆలోచన చేయాలని చెప్పారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం టీజీ ఎస్పీడీసీఎల్ (హైదరాబాద్), టీజీ ఎన్పీడీసీఎల్ (వరంగల్) ఉండగా.. కొత్తగా మరో డిస్కమ్ రానుంది. దీనివల్ల ప్రస్తుత డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడి, జాతీయ స్థాయిలో పరపతి పెరుగుతుందని సీఎం అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని స్పష్టం చేశారు.


**రుణ భారాన్ని తగ్గించాలి..**

డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్తు సంస్థలపై ఇప్పుడున్న రుణ భారాన్ని త గ్గించాలని సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీతో తీసుకున్న రుణాల వల్ల డిస్కమ్‌లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను 6 శాతం వరకు వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు పెట్టాలని ఆదేశించారు. సౌర విద్యుత్తును అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో కూడా సౌర విద్యుత్తును అందుబాటులోకి తేవాలని చెప్పారు. సచివాలయంలో నీడ లేకపోవడంతో వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. విద్యుత్తు అవసరాలతో పాటు పార్కింగ్ ఇబ్బందులు తొలగేలా సచివాలయం చుట్టూ సోలార్ ఫెన్సింగ్, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకోసం యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని అన్ని గిరిజన, ఆదివాసీ గూడేలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేయాలని చెప్పారు. రానున్న మూడేళ్లలో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు పథకాన్ని వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌరవిద్యుత్తు పంపుసెట్లు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్‌ను అధికారులు వివరించారు. 2020 ఫిబ్రవరి 20న 13168 మెగావాట్ల డిమాండ్ ఏర్పడగా.. 2021 మార్చి 26న 13,688 మెగావాట్లు, 2022 మార్చి 29న 14,163 మెగావాట్లు, 2023 మార్చి 30న 15,497 మెగావాట్లు, 2024 మార్చి 8న 15623 మెగావాట్లు, 2025 మార్చి 20న అత్యధికంగా 17,162 మెగావాట్ల డిమాండ్ ఏర్పడిందని అధికారులు సీఎంకు నివేదించారు. వార్షిక విద్యుత్తు వినియోగం ఏటా 9.8 శాతం దాకా పెరుగుతోందని గుర్తుచేశారు. కొన్ని ప్రాంతాల్లో వినియోగ వృద్ధి 15 శాతం ఉండగా.. మరికొన్ని ప్రాంతాల్లో 30 శాతంగా ఉందన్నారు. డిమాండ్‌ను బట్టి విద్యుత్తు వినియోగ ప్రాంతాలను నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపారు

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి..

**-రాష్ట్రపతితో ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లో చేర్పించాలి..**
**- బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ..**

ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ...
బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతితో ఆమోదింపజేసి 9వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం చేయాలన్న లక్ష్యంతో ఎన్నో అవాంతరాలు ఎదురైనప్పటికీ అన్నింటిని అధిగమించి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో కులగణనను పక్క ప్రణాళికతో పూర్తిగా పారదర్శకంగా,శాస్త్రీయంగా కులగనను పూర్తి చేసిందన్నారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గత శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అందుకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్లును ఆమోదింప చేసిందన్నారు.కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసిందనీ, తెలంగాణలో కులగణన చేయడంతో ఆ ఒత్తిడికి లొంగి కేంద్ర ప్రభుత్వం 2026 లో జరిగే కులగణనను చేర్పించిందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన ఆర్డినెన్స్ ను సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గవర్నర్ కు పంపినట్లు ఆయన



పేర్కొన్నారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆమోదించడం లేదో స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లకు అడ్డుపడే రాజకీయ పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, రాష్ట్ర బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతితో ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లో చేర్పించి చట్టబద్ధత కల్పించాలని లేకపోతే టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలు,బీసీ నాయకులు అందరిని కలుపుకుపోయి రానున్న స్థానిక సంస్థ గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఆర్మూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నార్కట్పల్లిలో నూతనంగా శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు**

నకరికల్లు నియోజకవర్గం:- ప్రజా స్వేచ్ఛ
నకిరేకల్ జూలై 30 సామాజిక తెలంగాణ న్యూస్.... ఈరోజు నార్కట్పల్లి పట్టణము కేంద్రానికి చెందిన అశోక్ స్వామి నూతనంగా ప్రతిష్టాపన చేసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ఆ ఎల్లమ్మ



తల్లి దీవెనలు ప్రజలందరి పైన ఉండాలని ఎటువంటి కరువు కాటకాలు రాకుండా రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో నీ కోరుతూ తెలియజేశారు వీరితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజలు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మోతె ఎస్ఐ కి సన్మానం చేసిన సామాజిక తెలంగాణ మోతె విలేకరి ఆర్కే నాయక్




మోతె, ప్రజా స్వేచ్ఛ
మండల కేంద్రం లో నూతనంగా వచ్చిన ఎస్ఐ అజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మీసేవ నిర్వాహకులు ఆర్కే అనిత నాయక్ సామజిక తెలంగాణ విలేకరి దరావత్ రామకృష్ణ నాయక్ ఏఐయుడబ్ల్యుసి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ దోసపాటి చిరంజీవి వారితో పాటు దోసపాటి ఉపేందర్ శాలువతో సన్మానం చెయ్యడం జరిగింది.
‘

## సన్నాం ధాన్యానికి 500 రు వెంటనే బోనస్ చెల్లించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోక



రాజన్న సిరిసిల్ల జిల్లా/// ప్రజా స్వేచ్ఛ
భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సన్నం ధాన్యానికి 500 బోనస్ చెల్లించాలని రాస్తారోకా చేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ధాన్యానికి 500 బోనసిస్తానని చెప్పి మాయమాటలు చెప్పి మాట మార్చి సన్నానికి మాత్రమే ఇస్తానని చెప్పి అవి కూడా రైతులు సన్నధాన్యం అమ్మి నాలుగు నెలలు అవుతున్న కూడా ఇంతవరకు రైతుల అకౌంట్లో డబ్బులు జమ కాలేదు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంపీటీసీ ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి లు నంది నరేష్ దాసరి గణేష్ శాగ లక్ష్మణ్ బాల గౌడ్ దాసరి పూర్ణిమ లహరి స్రవంతి తేజస్వి కిరణ్ నాయక్ రవి నాయక్ కమ్మరి ఆంజనేయులు వంగ బాపురెడ్డి కంచర్ల పరశురాములు రంజిత్ వంగల రాజిరెడ్డి మెడిశెట్టి బాలయ్య గడ్డం రవి రవీందర్ నాయక్ సత్యం రెడ్డి గుర్రాల రాజిరెడ్డి కిషన్ బాలకృష్ణ తిరుపతి ప్రకాష్ గణేష్ నాయక్ జవహర్ పరశురాం రెడ్డి చరణ్ గౌడ్ నవీన్ సాగర్ కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



జగిత్యాల , ప్రజా స్వేచ్ఛ...
ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రెండు నెలల క్రితం పీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు చేతుల మీదుగా ప్రోసిడింగ్ పత్రాలు అందుకున్న మలుకుల లక్ష్మి, దాతర్క వనితలు స్వయంగా కూలీ పనులు చేసుకునేటివాళ్లు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వేగంగా బేస్మెంట్ వరకు పనులు పూర్తయ్యాయి. మంగళవారం వీరి ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.1 లక్ష రూపాయల మొదటి విడత నిధులు జమ కావడంతో లబ్ధిదారులు ఆనందంతో మురిసి పోయారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ కృతజ్ఞతగా లబ్ధిదారులు పాలాభిషేకం నిర్వహించారు.“ఇరవై సంవత్సరాల తర్వాత మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల కల నిజమైంది. పేదింటి కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి, ఇందుకు సహకరించిన కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, పీసీసీ నేత జువ్వాడి కృష్ణారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు”తెలిపారు ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, మాజీ ఎంపీటీసీ శాంత జీవన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, తేలు రమేష్, దుద్దుల లింగన్న,విడి సి చైర్మన్ జాన శంకర్, పుప్పాల శ్రీనివాస్ బైన నడిపి మల్లయ్య, సిహెచ్. నరేష్, గోపు రాజేందర్, తేలు నర్సయ్య, కంఠం ఏసుదాసు, శోభన్, ఇప్పలింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా పల్లె శేఖర్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్వేచ్ఛ

కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ ఈనెల 29న వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభలో యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.గత 25 సంవత్సరాల నుండి విద్యార్థి సంఘం, చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ కార్యదర్శిగా, చౌటుప్పల్ మండల పార్టీ కార్యదర్శిగా సేవలందించడం జరిగింది. పార్టీ జిల్లా నాయకత్వం తన సేవలను గుర్తించి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగింది తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్ల వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ,గోదా శ్రీరాములు గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భేచిరగ్ మధారం ముత్యాలమ్మ ఆలయ అఢహక్ కమిటీ రద్దు

### ఆగస్టు 10న బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



సూర్యాపేట , ప్రజా స్వేచ్ఛ

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బేచిరాగ్ మాధారం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయ అడహక్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆలయ శాశ్వత కమిటీ అధ్యక్షులు వల్దాస్ ఏడుకొండలు ప్రకటించారు. బుధవారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న అమ్మవారి బోనాల మహోత్సవాన్ని అంగరంగ వైబవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోనాల మహోత్సవాన్ని శాశ్వత కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం భక్తులు ఎలాంటి విరాళాలు ఇవ్వవద్దని ఎవరైనా విరాళాలు అడిగితే తమ దుష్టికి తేవాలన్నారు. ఈ నెల 10న నిర్వహించే బోనాల మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కుపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో శాశ్వత కమిటీ సభ్యులు వల్గాస్ రాజీవ్, సలీమ్, షేక్ మహిమూద్ లు పాల్గొన్నారు.

# సంపత్ కుమార్ కు ఘనంగా సన్మానం సన్మానించిన ధైద రవీందర్

నకిరేకల్, ప్రజా స్వేచ్ఛ



ఈరోజు హైదరాబాద్ పట్టణంలో ఏఐసిసి కార్యదర్శి అండ్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయిన సంపత్ కుమార్ కు మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువా కప్పి మరియు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధైద రవీందర్ మరియు తదితరులు ఉన్నారు

# వ్యవసాయ సాంకేతిక యజమాన్య చైర్మన్ గా ప్రమాణ స్వీకారం..



పరిగి, ప్రజా స్వేచ్ఛ

పరిగి పట్టణంలోని ప్రజా భవన్,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,లో ఏటీమ్ఏ(వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ పరిగి చైర్మన్‌గా కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి ని మరియు పాలకవర్గ కమిటీ సభ్యులుగా ప్రమాణం చేసిన ఇతర సభ్యులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 6నే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా.. బీసీ రిజర్వేషన్లపై జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా యథాతథం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

- -వచ్చే నెల 4 తర్వాత విరామం.. ఢిల్లీ టూర్
- -5న ఢిల్లీకి సీఎం,మంత్రులు, ప్రజాప్రతినిధులు
- -బీసీ బిల్లుల ఆమోదం కోసం ఉభయసభల్లో వాయిదా తీర్మానాలు
- -6న ధర్నా.. 7న రాష్ట్రపతికి వినతిపత్రం
- -సీఎం రేవంత్, మీనాక్షి, మహేశ్‌గౌడ్ భేటీలో నిర్ణయం

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ...

బీసీ రిజర్వేషన్ల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ ముందుగా నిర్ణయించుకున్న ప్రణాళిక ప్రకారమే జరగనుంది. వచ్చే నెల (ఆగస్టు) 5న పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపీలతో బీసీ బిల్లులపై వాయిదా తీర్మానాలు ఇప్పించి చర్చ కోసం పట్టుబట్టడం, 6న జంతర్‌మంతర్ వద్ద ధర్నా, 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం సమర్పించడం యథా తథంగా కొనసాగనున్నాయి. ఈ మేరకు గురువారం నుంచి ఆగస్టు 6 వరకు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించాల్సిన పాదయాత్ర షెడ్యూల్‌లో మార్పులు చేశారు. 4వ తేదీ తర్వాత యాత్రకు విరామం ఇవ్వాలని, ఢిల్లీ పర్యటన ముగిశాక తిరిగి కొనసాగించాలని బుధవారం తన నివాసంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో నిర్వహించిన భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

నిజానికి ఆపరేషన్ సింధూర్ సహా కీలక అంశాలపై పార్లమెంటులో చర్చ కొనసాగుతుండటం, మరోవైపు 6వ తేదీ వరకు రాష్ట్రంలో పాదయాత్ర నేపథ్యంలో ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణను 11వ తేదీకి వాయిదా వేయాలని భావించారు. కానీ ఆపరేషన్ సిందూర్‌పై చర్చ మంగళవారమే ముగియడంతో ఢిల్లీలో కార్యాచరణ యథాతథంగా నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చారు.

**ప్రత్యేక రైల్లో ఢిల్లీకి బీసీ నేతలు**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహాధర్నాలో పాల్గొనేందుకు రాష్ట్రం నుంచి బీసీ ప్రతినిధులు ఈ నెల 5న ప్రత్యేక రైల్లో వెళ్లనున్నారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి 50మంది చొప్పున బీసీ నేతలను సమీకరించి తీసుకెళ్లాలని మీనాక్షి, మహేశ్‌గౌడ్, సీఎం రేవంత్‌ల భేటీలో నిర్ణయించారు. సీఎం, మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా 5వ తేదీనే ఢిల్లీకి వెళ్లి మూడు రోజులు మకాం వేయనున్నారు. ధర్నాలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ ముఖ్యనేతలు, బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి హైదరాబాద్‌కు రానున్నారు.

**వీలైనంత త్వరగా నామినేటెడ్ పోస్టుల భర్తీ!**

సీఎం రేవంత్, మీనాక్షి, మహేశ్‌గౌడ్‌ల భేటీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీ కమిటీల ఏర్పాటుపైనా చర్చించారు. మంగళవారం ఉమ్మడి జిల్లాల వారీగా అబ్జర్వర్లు, పార్టీ ముఖ్య నేతలు ఇచ్చిన నివేదికలపై సమీక్షించారు. వీలైనంత త్వరగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించారు.

**నేటి నుంచే జనహిత పాదయాత్ర**

మహేశ్‌గౌడ్ నేతృత్వంలో మీనాక్షి నటరాజన్ ముఖ్యఅతిథిగా జనహిత పేరిట టీపీసీసీ తలపెట్టిన పాదయాత్ర గురువారం పరిగిలో ప్రారంభం కానుంది. 4వ తేదీన ఖానాపూర్‌లో శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం తర్వాత విరామం ఇవ్వనున్నారు. ఢిల్లీ పర్యటన ముగిశాక చొప్పదండి, వర్ధన్నపేటల్లో పాదయాత్ర నిర్వహించి మళ్లీ విరామం ఇస్తారు. ఆగస్టు 15 తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభం కానుంది.

# లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

### జీనియస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ





యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్వేచ్ఛ..

విద్యార్థులు లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి, మండల పరిధిలోని దేవలమ్మ నాగారం లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిలితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, ఎంతోమంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని, ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు. ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, దాన్ని సక్రమంగా ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని, దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు. సిగరెట్టు, గుట్కా, మద్యం అలవాటు ఎన్నో జీవితాలను నాశనం చేస్తుందని ఉదాహరించారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైందనీ చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే స్థాయికి ఎదిగారని, ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు. ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉండరని నీకు నువ్వే ప్రత్యేకమని, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు జన్మభూమికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు. మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, లయన్స్ కటకం ప్రశాంత్, సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం.

జహీరాబాద్ ,ప్రజా స్వేచ్ఛ....



జహీరాబాద్ నియోజకవర్గం లోని జరా సంఘం మండల కేంద్రం లో వాసవి కళ్యాణ మండపము లో బుధవారం జరిగిన మేదపల్లి గ్రామ క్రీస్తు శేషులు సంగమేశ్వర్ ,సువర్ణ ల కుమారుని వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ వివాహ వేడుకల్లో మాజీ సర్పంచులు శంకర్ ,సంగమేశ్వర్ ,పరమేశ్వర్ నాయకులు నరసింహులు, సుభాష్ రావు, జైపాల్ బసంత్ పాటిల్ ,అభిలాష్ రెడ్డి ,,ప్రవీణ్ కుమార్ ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## ఐఫోన్ 17 సిరీస్‌లో కెమెరా, డిజైన్‌లో పెద్ద అప్‌గ్రేడ్‌లు ఇవేనా?

### ధర ఎంత ఉంటుంది?



ఈ సంవత్సరం ఆపిల్ తన కొత్త ఐఫోన్ మోడల్‌తో ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులను ఆకర్షించడానికి మరోసారి సిద్ధంగా ఉంది. కంపెనీ రాబోయే ఐఫోన్ 17 సిరీస్ గురించి గత కొన్ని నెలలుగా చర్చలు, లీక్‌లు వస్తున్నాయి. ఆపిల్ త్వరలో ఐఫోన్ 17 సిరీస్‌ను విడుదల చేయవచ్చని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఇందులో మొత్తం నాలుగు మోడళ్లు ఉంటాయి. ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్. అయితే ప్రస్తుతం వెలువడుతున్న లీకులు, నివేదిక ప్రకారం చూస్తే..

iOS 26, కొత్త టెక్నాలజీతో..

ఐఫోన్ 17 సిరీస్ ఆపిల్ తాజా ఆపరేటింగ్ సిస్టమ్ iOS 26 ను పొందుతుంది. ఇది "లిక్విడ్ గ్లాస్" డిజైన్, కొత్త ఆపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లతో రానుంది. అయితే పూర్తిగా AI ఆధారిత సిరి వెర్షన్ 2026లో ప్రారంభించనుంది.


**డిజైన్, డిస్‌ప్లే, సైజ్‌లో కొత్తగా ఏమి ఉంటుంది?**

ఐఫోన్ 17 ప్రో మాక్స్ డిజైన్ మునుపటి ఐఫోన్ 16 ప్రో మాక్స్‌ని పోలి ఉంటుంది. ముందు వైపు పెద్దగా మార్పు ఉండదు. కానీ వెనుక ప్యానెల్‌లో పెద్ద మార్పు ఉంటుందని చెబుతున్నారు. నివేదికల ప్రకారం.. కెమెరా మాడ్యూల్ ఇప్పుడు కొత్త క్షితిజ సమాంతర స్ట్రిప్‌లో కనిపిస్తుంది. ఇది ఫోన్ మొత్తం వెడల్పును విస్తరించి, బాడీ రంగుతో సరిపోతుంది. ఈసారి కూడా స్క్రీన్ పరిమాణం అలాగే ఉంటుందా?

### ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలు..

## టీసీఎస్ లేఆఫ్స్ వేళ ఇన్ఫీ కీలక ప్రకటన

భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ





విషయాన్ని వెల్లడించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు.'ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు, డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది' అని సీఈఓ వెల్లడించారు.

## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు..

### కొన్ని గంటల్లోనే రేట్లు తారుమారు.. తులంపై ఎంత పెరిగిందో తెలుసా?


బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఒక స్వల్పంగా పెరిగితే మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. జూలై 29న ఉదయం 6 గంటల సమయానికి బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారం ధర 99 వేల్లోనే ట్రేడయ్యింది. కానీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి పరిశీలిస్తే భారీగా ఎగబాకింది. బంగారం కొనుగోలు చేసే మహిళలకు గట్టి షాకిచ్చింది. ఇప్పుడు 24 క్యారెట్ల పది గ్రాముల ధరపై ఏకంగా 660 రూపాయలు పెరిగి 1 లక్షా 480 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 600 రూపాయల మేరకు పెరిగి తులం ధర 92,210 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే నేనుందుకు తగ్గాలే అన్నట్లుగా కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు పెరిగి ప్రస్తుతం



కిలో వెండి ధర 1 లక్షా17 వేల రూపాయల వద్ద నమోదైంది. ఇక చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో అయితే 1 లక్షా 27 వేల వరకు ఉంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. గత కొద్ది రోజులుగా స్వల్పంగా తగ్గిన ఈ పసిడి ధరలు తాజాగా ఊహించని రీతిలో మళ్లీ ఎగబాకాయి. మార్కెట్‌లో ప్రస్తుతం బంగారం కొనాలంటేనే భయపడిపోతున్నారు. సామాన్యులకు సైతం అందని ద్రాక్షలా మారిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి.పండుగ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వినాయక చవితి, దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగలకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు మరింత భగ్గుమనేలా ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే బంగారం కొనాలంటేనే భారంగా మారిన మహిళలకు.. ముందుందు గ్రాము కొనాలన్న కూడా కొనలేని పరిస్థితి ఉండే అవకాశం ఉంది.మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే తగ్గినప్పుడు, బంగారం దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో విధించిన టారిఫ్ సుంకాలు ఆగస్టు 1 నుంచి మళ్లీ అమల్లోకి రానున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణిస్తున్నారు.

## ఐసీసీ ర్యాంకింగ్స్.. టీ20 నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా అభిషేక్ శర్మ..

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ ట్రావిస్ హెడ్‌ను అధిగమించి టీ20ల్లో నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ ఆడకపోవడంతో హెడ్ ఒక స్థానం దిగజారి రెండోస్థానానికి పడిపోయాడు. అభిషేక్ కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. అంతే కాదు. టెస్ట్, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లలో (బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండర్) భారత ఆటగాళ్లు ఆధిపత్యం కొనసాగిస్తున్నారు. అభిషేక్‌తో పాటు శుభ్‌మాన్ గిల్ వన్డేలలో నంబర్ వన్ బ్యాట్స్‌మగా ఉండగా.. జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ బౌలర్లలో నంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. అదే సమయంలో టెస్ట్ ఆల్ రౌండర్లలో రవీంద్ర జడేజా నంబర్ వన్, టీ20 ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్‌గా ఉన్నారు. జట్టు ర్యాంకింగ్స్‌లో వన్డేలు, టీ20ల్లో భారత జట్టు నెంబర్ వన్‌గా కొనసాగుతున్నది. అభిషేక్ ప్రస్తుతం 829 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా.. ట్రావిస్ హెడ్ 814 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు.అభిషేక్ శర్మ ఇప్పటి వరకు టీమిండియా తరఫున 17 టీ20 మ్యాచులు ఆడి 33.44 సగటు 193.85 స్ట్రయిక్ రేట్‌తో 535 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, మరో రెండు హాఫ్ సెంచరీలున్నాయి.




బౌలింగ్ చేసి ఆరు వికెట్లు పడగొట్టాడు. విధ్వంసక ఓపెనర్‌గా గుర్తింపు పొందిన అభిషేక్.. టీ20ల్లో కీలక ఆటగాడిగా మారాడు. అదే సమయంలో ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్లలో రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మీరాజ్ కంటే.. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 117 రేటింగ్ పాయింట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. ఐసీసీ విడుదల చేసిన ప్రకటనలో ఆల్‌రౌండర్ల జాబితాలో నెంబర్ వన్‌గా ఉన్నాడని తెలిపింది. 422 పాయింట్లతో బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మిరాజ్ కంటే 117 పాయింట్లు ముందంజలో ఉన్నాడు. జడేజా ఐదు స్థానాలు ఎగబాకి బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్‌లో 29వ స్థానానికి, బౌలర్లలో ఒక స్థానం 14వ స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్‌లలో వాషింగ్టన్ సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకున్నాడు. మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో జడేజాతో కలిసి ఐదవ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే. సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్ల జాబితాలో 13వ స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రెండు వికెట్లు కూడా తీసుకున్నాడు. ఇక టెస్టుల్లో జో రూట్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతుండగా.. న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్ మూడో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు బ్యాటర్ బెన్ డకెట్ ర్యాంకింగ్ 10వ స్థానానికి చేరుకున్నాడు. జాక్ క్రౌలీ 43వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టెస్ట్ ఆల్ రౌండర్ల జాబితాలో మూడు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. డిసెంబర్ 2022 తర్వాత ఇదే అత్యుత్తమ ర్యాంకింగ్. మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్ ఆడిన ఏకైక ఇన్నింగ్స్‌లో రూట్ 150 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. స్టోక్స్ ఐదు వికెట్లు తీయడమే కాకుండా 141 పరుగులు చేశాడు. బౌలర్లలో నాలుగు సంవత్సరాల తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చిన జోఫ్రా ఆర్చర్ 38 స్థానాలు ఎగబాకి 63వ స్థానానికి చేరుకున్నాడు. క్రిస్ వోక్స్ ఒక స్థానం ఎగబాకి 23వ స్థానానికి చేరుకున్నాడు.

# స్పోర్ట్స్

## సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన.. అండర్ -19 స్క్వాడ్‌లో వైభవ్..!




ఇంగ్లండ్ గడ్డపై దుమ్మురేసిన భారత అండర్ -19 జట్టు త్వరలోనే ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. సెప్టెంబర్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు మల్టీ డే మ్యాచ్‌ల కోసం కుర్రాళ్లతో కూడిన టీమిండియా కంగారూ గడ్డపై అడుగుపెట్టనుంది. ఈ టూర్‌కు నెల రోజుల సమయం మాత్రమే ఉన్నందున బుధవారం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు.ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా, విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికవ్వగా.. ఇంగ్లండ్ గడ్డపై మెరుపు సెంచరీతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అభిజ్ఞాన్, హర్వాన్ష్ వికెట్ కీపర్లుగా స్థానం సంపాదించారు. మరో ఐదుగురిని స్టాండ్ బైగా ఎంపిక చేశారు సెలెక్టర్లు.

**భారత అండర్ -19 స్క్వాడ్ :** ఆయుష్ మాత్రే(కెప్టెన్), విహాన్ మల్హోత్రా(వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు(వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్(వికెట్ కీపర్), ఆర్ ఎస్ అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, నమన్ పుష్పక్, హెనిల్ పటేల్, డీ దీపేశ్, కిషన్ కుమార్, అన్మోల్‌జిత్ సింగ్, ఖిలాన్ పటేల్, ఉద్ధవ్ మోహన్, అమన్ చౌహాన్.

**స్టాండ్ బై ప్లేయర్స్ :** యుధజిత్ గుహ, లక్ష్మణ్, బీ.కే. కిశోర్, అలంక్రిత్ రపాలే, అర్ణవ్ బుగ్గా.

## అర్షదీప్ అరంగేట్రం పక్కా.. పిచ్ చూశాకే బుమ్రాపై నిర్ణయం..!

అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీలో ఆఖరి టెస్టుకు కౌంట్‌డౌన్ మొదలైంది. సిరీస్ సమం చేయాలంటే గెలవడం తప్ప మరో దారి లేని పరిస్థితుల్లో భారత జట్టు ఓవల్ ఫైట్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించడంతో.. టీమిండియా ఎవరెవరితో ఆడనుంది? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడిన శుభ్‌మన్ గిల్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ సిద్ధం చేసిన ఇంగ్లండ్‌కు కౌంటర్‌గా తమ లైనప్ ఉంటుందని తెలిపాడు.ఓవల్ టెస్టుకోసం ఇంగ్లండ్ నాలుగు మార్పులు చేయగా.. కనీసం రెండు మూడు మార్పులతో భారత జట్టు ఆడనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. గాయం నుంచి కోలుకున్న లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్షదీప్ సింగ్ అరంగేట్రం, బుమ్రాను




ఆడిస్తారా? అనేది అంతుచిక్కడం లేదు. అయితే.. సారథి గిల్ దాదాపు ఈ ఇద్దరిని ఆడించనున్నట్టు చెప్పాడు. 'అర్ష్‌దీప్ సింగ్‌ను సిద్ధంగా ఉండాలని చెప్పాం. అతడు అరంగేట్రం చేయడం దాదాపు ఖాయమే.అయితే.. తుది జట్టులో ఎవరిని తీసుకోవాలి అనేది పిచ్‌ను చూశాకే నిర్ణయిస్తాం. ఇంగ్లండ్ ఎంపిక చేసిన పదకొండు మందిలో ప్రధాన స్పిన్నర్ లేదు. జో రూట్, జాకబ్ బెథెల్ పార్ట్ టైమ్ స్పిన్నర్లు మాత్రమే. జడేజా, సుందర్ రూపంలో మాకు నిఖార్సైన స్పిన్ ఆల్‌రౌండర్లు ఉన్నారు. వీళ్లిద్దరూ బ్యాటుతో, బంతితో రాణించగలరు' అని గిల్ వెల్లడించాడు.బుమ్రాను ఆడిస్తారా? అనే ప్రశ్నకు మాత్రం భారత కెప్టెన్ స్పష్టత ఇవ్వలేదు. 'బుమ్రా మా ప్రధాన పేసర్. ఓవల్ వికెట్ మీద పచ్చిక ఎక్కువ ఉంది. చూస్తుంటే పేసర్లకు అనుకూలించేలా రూపొందించారని అనిపిస్తోంది. అందుకే.. గురువారం పిచ్‌ను పరీక్షించాకే తుది జట్టును ప్రకటిస్తాం అని గిల్ వివరించాడు. అంతేకాదు ఎనిమిదో స్థానంలో సుందర్ చక్కగా సరిపోయాడని.. ఆపద్బాంధవుడిలా అతడు అవతరించిన తీరు జట్టుకు ఎంతో లాభిస్తోంద'ని కెప్టెన్ తెలిపాడు. పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన పంత్ బదులు జగదీశన్‌ను తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు.



# గ్లామర్ ఫోజులతో రచ్చ రచ్చ..

## ఆఫర్స్ కోసం చిట్టి వెయిటింగ్ ఇక్కడ..


టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ క్రేజ్ సొంతం చేసుకున్న హీరోయిన్లలో ఫరియా అబ్దుల్లా ఒకరు. ఫస్ట్ మూవీ నుంచే తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. కేవలం కామెడీ రోల్స్ మాత్రమే కాకుండా గ్లామర్ లుక్స్ లోనూ కట్టిపడేసింది.సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోస్ షేర్ చేసే ఫరియా.. తాజాగా చీరలో గ్లామరస్ ఫోటోస్ పంచుకుంది. ట్రాన్స్ పరెంట్ స్టైలిష్ చీరలో ఫరియా వేసిన హావభావాలు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. మత్స్యకన్య వైబ్స్ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కు తగ్గట్టే.. ఆమె లుక్ మరింత అందంగా కనిపిస్తుంది.చీరతోపాటు స్లీవ్ లెస్ బ్లౌజ్, లాంగ్ హెయిర్, కాంతివంతమైన మేకప్ ఆమె లుక్ ను మరింత హైలెట్ చేస్తున్నాయి. కెమెరా ముందు సునాయాసంగా ఇచ్చిన ఫోజులు చూసి ఫ్యాషన్ ప్రేమికులు ఫిదా అవుతున్నారు. మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఫరియా.ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినప్పటికీ ఆ స్థాయిలో హిట్స్ అందుకోలేకపోయింది. అయినా స్క్రీన్ ప్రెజన్స్, డ్యాన్సింగ్ స్కిల్స్ కామెడీ టైమింగ్ తో జనాల హృదయాలను గెలుచుకుంది. సినిమాలతోపాటు పలు ఓటీటీ ప్రాజెక్టులలోనూ మెరిసింది.అందం, అభినయంతో కట్టిపడేస్తోన్న ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు మాత్రం అంతగా రావడం లేదు. దీంతో నిత్యం గ్లామరస్ లుక్స్ తోపాటు ట్రెడిషనల్ డ్రెస్స్ లో కనిపిస్తుంది ఈ అమ్మడు. తాజాగా ఈ ముద్దుగుమ్మ లేటేస్ట్ ఫోటోస్ వైరలవుతున్నాయి.



# విడుదల తేదీని ప్రకటించిన జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి'

బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి'. ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తుంది. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మ్యాడాక్ ఫిల్మ్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మొదట జూలైలో ఈ సినిమాను విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వచ్చింది. అయితే తాజాగా ఆగస్టు 29న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. సౌత్ ఇండియా - నార్త్ ఇండియా లవ్‌స్టోరీగా ఈ సినిమా రాబోతుంది.

# రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం.. పోస్టర్ రిలీజ్




కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని నిర్మించబోతోంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. చిత్రానికి అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. "అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ" అంటూ పోస్ట్ చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, సాయి సౌజన్య కూడా ఈ నిర్మాణంలో పాలుపంచుకుంటుంది. ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి.రిషబ్ శెట్టి చివరిగా 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, మరియు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# గ్లామర్ డోస్ పెంచిన అనసూయ..

## చీరలో అదిరిపోయిందిగా..

అందాల ముద్దుగుమ్మ యాంకర్ ,నటి అనసూయ భరద్వాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు గోల్డ్ అండ్ బ్లాక్ కలర్ చీరలో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. పాములాంటి కళ్లతో తన అందంతో అందరినీ కాటేసేలా తన అందాల సెగలు కురిపిస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి సంబంధించిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి.బ్యూటీ అనసూయ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు జబర్దస్త్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకొని, సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి తన నటనతో ఎంతో మందిని ఆకట్టుకుంటుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, అందాలతో మాయ చేయడమే కాకుండా కౌంటర్స్ ఇవ్వడంలో కూడా ముందే ఉంటుంది.జబర్దస్త్‌లో తన యాంకరింగ్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకున్న అనసూయ, సొగ్గాడే చిన్నినాయన సినిమాలో మెరిసి, తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత ఏకంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన, రంగస్థలం సినిమాలో ఛాన్స్ కొట్టేసి, ఈ మూవీలో రంగమత్తపాత్రలో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. దీంతో ఈ బ్యూటీ కెరీర్ ఒక్కసారిగా మలుపు తిరిగింది.వరసగా ఆఫర్స్ రావడంతో, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీ పుష్ప, పుష్ప2లో దాక్షాయణి పాత్రలో తన విలనిజం చూపిస్తూ నటనా విశ్వరూపం చూపిందనే చెప్పాలి. ఇలా సిల్వర్ స్క్రీన్ పై తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ముద్దుగుమ్మల్లో ఈ చిన్నది ముందుంటుది. తన హాట్, క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు చీరలో, తన అందాలతో మతిపొగొడుతుంది. పాములాంటి కళ్లతో తన అందాలతో సెగలు కురుపిస్తుంది రంగమ్మత్త. ప్రస్తుతం ఈ పొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# తను శాంతించింది.. స్నేహం చిగురించింది



ఒక్కోసారి షూటింగ్ లొకేషన్స్‌లో ఊహించని సంఘటనలు ఎదురవుతుంటాయి. రీసెంట్‌గా బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండేకు అలాంటి సంఘటనే ఎదురైంది. ప్రస్తుతం తాను 'తూ మేరీ మై తేరా.. మై తేరా తూ మేరీ' అనే రొమాంటిక్ లవ్‌స్టోరీలో నటిస్తున్నది. కార్తీక్ ఆర్యన్ ఇందులో కథానాయకుడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న ప్రేమికుల రోజు కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రాజస్థాన్‌లో జరుగుతున్నది. ఆ సినిమా సెట్‌లోనే అనన్యకు ఊహించని ప్రమాదం ఎదురైంది. అక్కడ దగ్గర్లో ఉన్న ఓ నెమలి ఉన్నట్టుండి అనన్య మీద ఎటాక్ స్టార్ట్ చేసింది. మనుషుల్ని చూస్తేనే నెమళ్లు ఆమడ దూరం పారిపోతుంటాయి. అలాంటిది ఓ నెమలి అనన్యపై ఎటాక్‌కు దిగడంతో అనన్య భయపడిపోయింది.ఈ హఠాత్పరిణామంతో షాక్‌కు గురైంది అనన్య. అయితే.. చివరకు ఎలాగో ఆ నెమలి శాంతించింది. అనన్యతో స్నేహం కూడా చేయడం మొదలుపెట్టింది. ఈ విషయాన్ని తాను ఇన్‌స్టా ద్వారా తెలియజేస్తూ, ఆ నెమలితో కూడిన తన ఫొటోలను కూడా పోస్ట్ చేసింది. 'అది శాంతించింది.. చివరికి స్నేహం చిగురించింది.' అని ఓ క్యాప్షన్ కూడా పెట్టింది అనన్య.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492